A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 162 గురువారం 11 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

# వైసిపిలో మరో వికెట్ డౌన్..

## ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా.!



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10: అధికార వైసీపీలో వరుసగా వికెట్లు పడిపోతున్నాయి. వైసీపీలో నేతల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు వైఎస్సార్సీకి గుడ్‌బై చెప్పేయగా.. తాజాగా ఆ లిస్ట్‌లో మరో నేత చేరిపోయారు. వైసీపీని వీడాలని కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ నిర్ణయం తీసుకున్నారు.

అధికార వైసీపీలో వరుసగా వికెట్లు పడిపోతున్నాయి. వైసీపీలో నేతల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు గుడ్‌బై చెప్పేయగా ఇప్పుడు మరో నేత ఈ జాబితాలో చేరిపోయారు. వైసీపీని వీడాలని కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ తీసుకున్నారు. **మిగతాది 2లో...**

## ఏపీలో ముచ్చటగా

# మూడు సర్వే లు..

## మరి ఎవరికి అనుకూలం.. ఎవరికి వ్యతిరేకం.!



(ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సంగడి ముగిసింది. దీంతో ఇప్పుడు సర్వే సంస్థలన్నీ ఏపీకి షిఫ్ట్ అయ్యాయి! ఈ క్రమంలో ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో ఏ పార్టీ సత్తా చాటబోతుందనే విషయాలను వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో స్వల్ప వ్యవధిలో మూడు సర్వేలు ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులపై ఫలితాలు వెల్లడించాయి. ఇందులో అటు వైసీపీకి, ఇటు టీడీపీ %–% జనసేన కూటములకూ గుడ్ న్యూస్ లు రావడం గమనార్హం. అవును%ా% ఏపీలో ఎన్నికల సందడి మొదలైపోయింది. ఇందులో భాగంగా ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేస్తున్నాయి. ఈ విషయంలో జగన్ అభ్యర్థుల ఎంపీకలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని, చాలా నియోజకవర్గల్లో పెను మార్పులు చేస్తున్నారని అంటున్నారు. వాటికి సంబంధించిన కథనాలు హల్ చల్ చేస్తున్నాయి. ఇదే సమయంలో చంద్రబాబు ఇప్పటికే సుమారు 60 మంది అభ్యర్థుల జాబితాను ఫైనల్ చేశారని, సంక్రాంతికి అధికారికంగా ప్రకటిస్తారని అంటున్నారు. **2లో...**



# ఇంతకు మాజీ మంత్రి ఆనం ఎందుకు మౌనం వహిస్తున్నారు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 10:

దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం అది. జిల్లాలో ఎవరికి టికెట్ ఇవ్వాలన్నా.. నిర్ణయించేంత బలమైన రాజకీయ చరిత్ర. అలాంటిది ఇప్పుడు ఆ కుటుంబంలో..అందులోనూ సీనియర్ మోస్ట్ పొలిటీషియన్.. మాజీమంత్రి, సీఎం రేసులో ఉన్న ఆ నాయకుడు ఇప్పుడు సైలెన్స్ గా ఉన్నారు. వైసీపీకి రెబల్‌గా మారి, అంతే స్పీడ్‌గా తెలుగుదేశం పార్టీ పంచన చేరిన అతను, ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారు..? ఇంతకీ ఎవరా నేత..? ఎందుకా మౌనం..? ఇది ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. **2లో...**

# సీఎం జగన్ పేదల పక్షపాతి..

## -అందుకే వైసిపిలో చేరుతున్న.- ఎంపీ కేశినేని నాని



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 10:

ఏపీలోని విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నాని చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలో వైసీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చంద్రబాబు పచ్చి మోసగాడని, అందులో డౌటేమి లేదని కలిసి ఉన్న కుటుంబాల్లో చిచ్చుపెట్టాడన్నారు. బుధవారం ఏపీ సీఎం వైఎస్ జగన్‌ను తాడేపల్లి నివాసంలో భేటీ అనంతరం మీడియా సమావేశంలో చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కుటుంబంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో పార్టీ కోసం ఆస్తి అమ్ముకున్నా. వ్యాపారం మానుకున్నా. సుమారు రెండువేల కోట్ల రూపాయలు నష్టపోయానని అన్నారు. పార్టీ కోసం నిజాయితీగా, ప్రాంతీయ అభివృద్ధి కోసం పాటు పడ్డానని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో తనను చంద్రబాబు బూతులు తిట్టించారని దుయ్యబట్టారు. చంద్రబాబు జైల్లో ఉన్నపుడు కుటుంబానికి అండగా ఉన్నానని గుర్తు చేశారు. పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామాను స్పీకర్‌కు ఫ్యాక్స్ ద్వారా పంపిస్తానని వెల్లడించారు.

పార్టీకి రాజీనామా చేశానని ప్రస్తుతం తాను ఫ్రీ బర్డ్' అని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల పక్షపాతిగా పని చేస్తున్నారని ఆయన చేపట్టే ప్రతి పథకం బాగున్నాయని కొనియాడారు. త్వరలో వైసీపీలో చేరనున్నానని ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేనలకు 40 సీట్ల కంటే ఎక్కువ రావని జోస్యం చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో టీడీపీ 80 శాతం ఖాళీ అవబోతుందని స్పష్టం చేశారు.

# వైసిపి మూడవ అభ్యర్థుల జాబితా విడుదల.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జనవరి 10:

వైసీపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలైంది. మొత్తం 17మందితో లిస్టు రిలీజ్ అయింది. ఇందులో 8 మంది ఎంపీలు, 9 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు ఉన్నారు. కర్నూల్ లోక్‌సభ బరిలో మంత్రి గుమ్మనూరి జయరామ్‌ను నిలపనున్నారు. అలాగే నెల్లూరు ఎంపీ స్థానం నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు నుంచి మాగుంట శ్రీనివాసరెడ్డి, త్వరలో వైసీపీలో చేరనున్న కేశినేనికి కూడా ఎంపీ టికెట్ కన్ఫామ్ అయింది. కేశినేనికి విజయవాడ టికెట్ కేటాయించారు. అలాగే బొత్స ఝాన్సీకి విశాఖ ఎంపీ టికెట్, ఎలిజాకు అమలాపురం, మజ్జి శ్రీనివాస్‌కు విజయనగరం, కిలార్ పద్మకు అనకాపల్లి లోక్‌సభ స్థానం కేటాయించారు జగన్.

అసెంబ్లీ ఎన్నికల్లోనూ అభ్యర్థులను మార్పులు చేర్పులు చేస్తూ మూడో లిస్ట్ విడుదల చేశారు జగన్. చింతలపూడి అసెంబ్లీ సెగ్మెంట్ బరిలో విజయ జయరాజ్ నిలువనున్నారు. చిత్తూరు నుంచి విజయానందరెడ్డి, గూడూరు నుంచి మెరుగు మురళీ, ఆలూరు నుంచి విరూపాక్ష, దర్శి నుంచి భూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నందికొట్కూర్ నుంచి గంగాధర, నెల్లూరు నుంచి కృపా లక్ష్మి, రాయదుర్గం నుంచి మెట్టు గోవింద రెడ్డి, మడకశిర నుంచి శుభ కుమార్‌ను పోటీ చేయించబోతున్నారు సీఎం జగన్.

రెండోసారి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు సీఎం జగన్. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులనే బరిలోకి దించుకున్నారు. ఈ క్రమంలో గ్రాఫ్ సరిగా లేని సిటింగ్‌లను పక్కన పెడుతున్నారు. అందుకోసమే సర్వే అంచనాలను దృష్టిలో పెట్టుకుని మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఇప్పటికే 11మందితో ఫస్ట్, 27మందితో సెకండ్ లిస్ట్ రిలీజ్ చేసిన సీఎం జగన్.. 17మందితో థర్డ్ లిస్టును విడుదల చేశారు.



# టీడీపీని అక్కడ

# జగన్ జీరో చేస్తారా.? ఢిల్లీ స్కెచ్ ..!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 10:

ఏపీలో ఎన్నికల పోరు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ప్రధాన పార్టీలు కొత్త వ్యూహాలతో సిద్దం అవుతున్నాయి. ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు ముందే కీలక పోరు జరగనుంది. చంద్రబాబుకు పెద్దల సభలో అసలు ప్రాతినిధ్యం లేకుండా చేసే అరుదైన అవకాశం జనగ్ చేతికి అందుతోంది. దీనిని కౌంటర్ చేసేందుకు చంద్రబాబు కొత్త వ్యూహాలు సిద్దం చేస్తున్నారు. దీంతో, ఢిల్లీ కేంద్రంగా ఏం జరుగుతుందనే ఉత్కంఠ మొదలైంది.

ఏపీలో అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే మరో ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నిక జగన్, చంద్రబాబు సమర్ధతకు పరీక్షగా మారనుంది. రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న మూడు రాజ్యసభ స్థానాలకు సంబంధించి అధికార, ప్రతిపక్షాల మధ్య కొత్త రాజకీయం మొదలైంది. వైసీపీ నుంచి వేమిరెడ్డి, బీజేపీ నుంచి సీఎం రమేష్, టీడీపీ నుంచి కనకమేడల రవీంద్ర కుమార్ పదవీ కాలం ముగియనుంది.

సార్వత్రిక ఎన్నికలకు ముందే ప్రస్తుత అసెంబ్లీ సంఖ్యా బలం ఆధారంగానే ఏపీ నుంచి ఈ మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ బలాలకు అనుగుణంగా ఈ మూడు స్థానాలు వైసీపీకి దక్కనున్నాయి. ఫలితంగా ఏపీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం ఉన్న 11 స్థానాలు వైసీపీ ఖాతాలో జమ కానున్నాయి. దీంతో, టీడీపీ రాజ్యసభలో జీరో కానుంది. ప్రాతినిధ్యం కోల్పోతోంది.

ఈ అరుదైన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సీఎం జగన్ భావిస్తున్నారు. నెంబర్ కూడా వైసీపీకే అనుకూలంగా ఉంది. అయితే, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న పరిణామాలతో జగన్ అలర్ట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలు టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటింగ్ చేసారు.

ఫలితంగా టీడీపీ నుంచి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ గెలుపొందారు. దీంతో, పార్టీ మారిన నలుగురు ఎమ్మెల్యేలపైన వైసీపీ అనర్హత వేటుకు సిద్ధమైంది. అదే సమయంలో సీట్ల రాని ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకొని రాజ్యసభ బరిలో నిలవాలనేది టీడీపీ ప్లాన్ గా తెలుస్తోంది. మూడు రాజ్యసభ సీట్లకు ఎన్నిక జరగనుండటంతో ఒక్కో అభ్యర్ధి గెలుపుకు దాదాపుగా 58 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది.

టీడీపీకి ప్రస్తుతం 19 మంది, వైసీపీ నుంచి వచ్చిన నలుగురితో 23 మంది బలం ఉంది. వైసీపీలో సీట్ల నిరాకరణ..అభ్యర్దుల మార్పు ద్వారా తమ వైపు వచ్చే వారి సంఖ్య పెరుగుతుందని అంచనా వేస్తోంది. టికెట్లు నిరాకరించిన ఎమ్మెల్యేల్లో అధికులు రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీకి అభ్యర్థికి క్రాస్ ఓట్ చేస్తే ఆ పార్టీ ఒక సీటును సునాయాసంగా గెలుచుకునే పరిస్థితి ఉంటుందని లెక్కలు వేస్తోంది. అయితే, ఈ సారి టీడీపీ రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి దిగి..ఓటింగ్ అనివార్యమైతే రెండో ప్రాధాన్యత ఓటింగ్ కీలకం అయ్యేలా వైసీపీ వ్యూహ రచన చేస్తోంది. అదే జరిగితే టీడీపీ అభ్యర్ది గెలిచే అవకాశం ఉండదు. దీంతో, ఎన్నికల వేళ రాజ్యసభలో టీడీపీకి ప్రాతినిధ్యం ఉండదు. మొత్తం ఏపీ నుంచి అన్ని స్థానాల్లోనూ వైసీపీ సభ్యులే ఉండనున్నారు. ప్రస్తుత సభ్యులు ఎరవైనా రాజీనామా లేదా, 2026లో మరోసారి ఖాళీల సమయంలోనే టీడీపీకి పెద్దల సభలో అవకాశం దక్కే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో. రాజ్యసభ ఎన్నికల వేళ ఏం జరుగుతుందనే ఉత్కంఠ కనిపిస్తోంది

# ఏపీకి ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ కీలక ప్రకటన.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 10:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో మూడు నెలలలో ఎన్నికలు రాబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండుసార్లు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ డిపాజిట్లు కూడా కోల్పోయింది.2014 ఎన్నికలకు ముందు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్ర విభజన జరగటంతో ఏపీలో కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీల విషయంలో కీలకమైంది ప్రత్యేక హోదా. దాదాపు పది సంవత్సరాలు పాటు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన చట్టంలో పొందుపరచడం జరిగింది. కానీ ఏపీకి ఇప్పటివరకు ప్రత్యేక హోదా కేటాయించలేదు. ఇదిలావుండగా ఇటీవల ఏపిలో కాంగ్రెస్ మెల్లమెల్లగా మళ్లీ పుంజుకుంటుంది.ఈ ఏడాది జనవరి స్టార్టింగ్ లో వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడంతో.. ఆమెకు ఏపీ పార్టీ బాధ్యతలను అప్పగిస్తారని ప్రచారం జరుగుతుంది. పరిస్థితి ఇలా ఉండగా ఏపీ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్ ఏపీ ప్రత్యేక హోదా విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ ప్రధానిగా ఉన్నంతకాలం ఏపీకి ప్రత్యేక హోదా రాదని అన్నారు. అంతేకాదు రాష్ట్రానికి ఇతర ప్రాజెక్టులు కూడా ఇవ్వరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విభజన హామీలు నెరవేరుతాయని, ఏపీకి రావలసిన నిధులు అన్ని వస్తాయని పేర్కొన్నారు. వైసీపీ పార్టీకి చెందిన ఎంపీలు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక ఇదే సమయంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ లోకి అనేక చేరికలు ఉంటాయని మాణిక్యం ఠాగూర్ వ్యాఖ్యానించడం జరిగింది.

# ఇంతకు మాజీ మంత్రి ఆనం ఎందుకు మౌనం వహిస్తున్నారు.!

ఉమ్మడి నెల్లూరు జిల్లా రాజకీయాల గురించి ప్రస్తావన రాగానే గుర్తొచ్చే కుటుంబాలు ఆనం, నేదురుమల్లి, నల్లపురెడ్డి, మాగుంట, బెజవాడ కుటుంబాల హవా నడిచేవి అప్పట్లో. దశాబ్దం క్రితం వరకు కూడా ఆనం కుటుంబం జిల్లాలో చెప్పిందే శాసనం అన్నట్లుండేది. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆనం రాంనారాయణ రెడ్డి, దివంగత వివేకానంద రెడ్డి పొలిటికల్ కెరీర్ ముందుకు సాగలేదు. 2016లో టీడీపీలో చేరడం.. సరైన ప్రాధాన్యత దక్కలేదని 2019 లో వైసీపీలో చేరిన రాంనారాయణ రెడ్డి వెంకటగిరి నుంచి విజయం సాధించారు. అయితే వైసీపీలో కూడా ఆనం ఇమడలేక పోయారు. ఇక్కడ ఆనంకు తగిన గౌరవం దక్కలేదన్నదీ ఆయన వర్గం మాట. దీంతో ఆనం రెబల్ గా మారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి ఓటేసి పార్టీ నుంచి బహిష్కరణ కు గురయ్యారు.

ఆనంకు మళ్లీ రాజకీయ పునర్జన్మ ఇచ్చింది వైసీపీ అన్నది పార్టీలో ఉన్న వారి మాట. అలాంటిది ఎలా ద్రోహం చేయగలిగారనే విమర్శలు, కౌంటర్లతో పొలిటికల్ హీట్ నడిచింది ఆమధ్య. ఇక అదే సమయంలో జిల్లాలో నారా లోకేష్ యువగళం యాత్ర ప్రవేశించింది. జిల్లాలో ఆత్మకూరులో జరిగిన తొలి సభ ఏర్పాట్లు ఆనం రాంనారాయణ రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. 2009 లో ఆనం కాంగ్రెస్ తరఫున ఆత్మకూరులో గెలిచారు. ప్రస్తుతం వెంగతగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే ఆనం రాజకీయ అరంగేట్రం నెల్లూరు సిటి నుంచి జరిగింది. ఇక్కడి నుంచే తన రాజకీయం ముగించాలని కోరిక ఉన్నట్లు బహిరంగంగానే చెప్పారు ఆనం. అందుకే నెల్లూరు సిటి స్థానం ఇవ్వాలని గట్టిగానే ప్రయత్నించారు.

అయితే నెల్లూరు సిటి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మాజీ మంత్రి నారాయణ ఇక్కడ నుంచి పోటీ ఖాయంగా కనిపిస్తోంది. ఆత్మకూరు నుంచి పోటీ చేయాలని అధిష్టానం చెప్పినా అందుకు ఆనం సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. వెంకటగిరి నుంచి అయిన అవకాశం ఇవ్వాలని కోరినా సానుకూలత రాలేదట. దీంతో ఆనం సర్వేపల్లి నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది. కానీ ఆనం నుంచి ఎలాంటి స్పందన లేదట. ఎక్కడా పర్యటనలు, ప్రచారాలు చేయడం లేదు. ఇంటికే పరిమితమై తన వద్దకు వచ్చే నేతలతో మాత్రమే మాట్లాడుతున్నారు. పొలిటికల్‌గా మౌనంగా ఉన్న ఆనం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు అనేది పొలిటికల్ సర్కిల్ లో హాట్ టాపిక్ గా మారింది.

2014 ఎన్నికల తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి తప్పు చేశామని, ఆతర్వాత వైసీపీలో చేరి ఇప్పుడు మళ్లీ టీడీపీకి దగ్గరై దూరంగా ఉండడం మరో తప్పిదమేనా అన్న చర్చ జరుగుతోందట. ఆనం అడిగిన చోట అధిష్టానం అవకాశం ఇస్తుందా లేక చెప్పిన చోట పోటీ చేయాలని చెబుతుందా..? ఆనం ఆలోచన ఏ విధంగా ఉండబోతోంది అనేది సస్పెన్స్ గానే ఉంది.

# జగనన్న పాలనకు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు.

-ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు వార్డ్ వైసిపి నాయకులు ఎమ్మెల్యే కు గజమాలతో స్వాగతం పలికారు. వార్డులో ఉన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. వార్డులో ఉన్న చిన్న చిన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకురాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చాలా గొప్పగా జరుగుతుందని. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్ళిన ఏ గడపకి వెళ్లిన జగన్ నామ స్మరణతో మారుమోగుతుందని అభివృద్ధి జరగలేదు అంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఓసారి గడపగడపకు కార్యక్రమానికివచ్చి చుస్తే వైఎస్ఆర్ సీపీకి ప్రజలు ఏ స్థాయిలో బ్రహ్మరథం పడుతున్నారో అర్థం అవుతుందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశామని మళ్లీ వేస్తే మహా పాపం చేసిన వాళ్ళు అవుతామని వారు స్పష్టం చేస్తున్నారు.జగనన్న ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో మా వాలంటీర్ వ్యవస్థ ఎంత అద్భుతంగా పనిచేస్తుందో చెప్పేందుకు ఉదయం ఆరు గంటల నుంచి నూతన పెన్షన్ అర్హులైన వారికి ఇంటింటికి తిరిగి ఇవ్వడమే ఉదాహరణ అన్నారు గతంలో మాదిరి రోజులు తరబడి తిరిగే సమస్య లేకుండా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మభూన్నిసా, వార్డు వైసిపి నాయకులు చాణిక్య రాజు, మాణిక్యరాజు, నాగేశ్వర్ రెడ్డి ,ప్రభుదాసు ,కే రవికుమార్, మహేష్, నరసింహులు, రామాంజనేయులు, చిమ్మ రవికుమార్ ,వంశీ, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ,కౌన్సిలర్స్ కలాం భాష, మేస చంద్రశేఖర్, వైసిపి నాయకులు దేవనగర్ బాషా, రహమతుల్లా, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, పార్థుడు, ఆంజనేయులు, వెంకటసుబ్బయ్య గౌడ్, మరియు రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

# వైసిపిలో మరో వికెట్ డౌన్.. ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా.!

కర్నూలు పార్లమెంట్ పార్టీ ఇంచార్జ్ పదవి నుంచి తప్పించడంతో ఆయన తీవ్ర మనస్థాపం చెందారు. దీంతో వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంజీవ్ కుమార్ ప్రకటించారు.

అయితే ఏ పార్టీలో చేరబోయేది ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఎంపీ తెలిపారు. జగన్‌ను కలవడానికి ఫోన్ చేస్తే ఎవరూ రిసీవ్ చేసుకోలేదని ఎంపీ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు పెద్దపీట వేస్తామంటారు కానీ, అది చేతల్లో ఉండదన్నారు. ఐదేళ్లలో అభివృద్ధి పనులు చేయలేకపోయానని విమర్శలు గుప్పించారు.

"వైద్యుడిగా ఉన్న నేను ప్రజలకు సేవ చేద్దామని వచ్చా. నేను వందశాతం లక్ష్యంలో పదిశాతమే సాధించా. ఎన్ని ప్రయత్నాలు చేసినా నియోజకవర్గం అభివృద్ధి చేయలేకపోయా. పెద్దలను కలసి రాజీనామా చేయాలని భావించా. నా రాజీనామాకు ప్రధాన కారణం అభివృద్ధి లేకపోవడమే. కరువు ప్రాంతమైన కర్నూలులో ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వలసలు, ఆత్మహత్యలు ఆగలేదు. ఈ పరిస్థితుల్లో పార్టీలో కొనసాగడం మంచిది కాదనుకున్నా. పార్టీకి, ఎంపీకి రాజీనామా చేస్తున్నా. బీసీలకు పదవులు ఇస్తున్నారు.. మా మాటకు పార్టీలో విలువివ్వడం లేదు. బీసీలకు ప్రత్యేకంగా అధికారం ఇవ్వడం లేదు. బీసీ ఎంపీలతో డిస్టెన్స్ చూపిస్తున్నారు.. వాళ్లకు సంబంధించిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. సీఎం వద్దకు తీసుకుపోతే పట్టించుకోలేదు. ఐదేళ్లలో కేవలం 3 సార్లు మాత్రమే సీఎంను కలిసేందుకు అవకాశం ఇచ్చారు. నీవు ఎందుకు కష్టపడతావు.. ఎమ్మెల్యేలు చూసుకుంటారని సీఎం నాకు సలహా ఇచ్చారు. అభివృద్ధి అంతా ఎమ్మెల్యేలు చూసుకుంటారని సీఎం చెప్పారు. ఎంపీగా అభివృద్ధి కోసం నేను ఎంతో ప్రయత్నం చేశా.. ప్రయోజనం దక్కలేదు. కర్నూలులో వలసలు ఆగాలి, ఆత్మహత్యలు ఆగాలని పోరాడా. సీఎం జగన్ అపాయింట్‌మెంట్ కోరినా ఇవ్వలేదు" అంటూ ఎంపీ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీలో ముచ్చటగా మూడు సర్వే లు.. మరి ఎవరికి అనుకూలం.. ఎవరికి వ్యతిరేకం.!

ఈ సమయంలో రాబోయే ఎన్నికల్లో గెలుపు తమరిదంటే తమరిదంటూ అధికార వైసీపీ, విపక్ష టీడీపీ %--% జనసేన కూటమి చెప్పుకుంటున్న వేళ%ూ% ఈసారి తమదే అధికారం అని కాంగ్రెస్, బీజేపీలు కూడా చెబుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా ఏపీలో మూడు సర్వే సంస్థలు వాటి వాటి ఫలితాలను విడుదల చేశాయి. వీటిలో ఏ సర్వే ఫలితాలు ఎలా ఉన్నాయన్నది ఇప్పుడు చూద్దాం.

ఇందులో కొన్ని రోజుల కిందట "జన్ మాట" అనే సర్వే సంస్థ ఏపీలో ప్రజానాడికి సంబంధించి ఒక రిపోర్టును విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం%ూ% ఏపీలో రాబోయే ఎన్నికల్లో అధికార వైసీపీకి 116-120 స్థానాల్లో విజయం దక్కుతుందని స్పష్టం చేసింది. ఇక, టీడీపీ-జనసేన కూటమి 62-64 స్థానాల్లో గెలుస్తుందని తెలిపింది. ఇక ఇతరులకు 2-4 స్థానాల్లో విజయం దక్కించుకునే అవకాశం ఉందని వెల్లడించింది..

ఇక "రా" అనే సర్వే సంస్థ కూడా డిసెంబరు 2 వతేదీ నాటికి ఏపీలో ఉన్న పరిస్థితిపై సర్వే ఫలితాలను ప్రకటించింది. ఇందులో భాగంగా%ూ% వైసీపీకి 115-122 స్థానాలు, జనసేన-టీడీపీ కూటమికి 62-66 స్థానాలు దక్కుతాయని పేర్కొంది. ఇక ఇతరులకు 2-4 స్థానాల్లో విజయం దక్కుతుందని వెల్లడించింది. ఇలా ఈ రెండు సర్వేలూ ఏపీలో మరోసారి వైసీపీకే ప్రజలు పట్టం కట్టే అవకాశం ఉందని తెలిపాయి!

ఇదే సమయంలో "చాణక్య" అనే మరో సంస్థకూడా తాజాగా సర్వే ఫలితాలను వెల్లడించింది. ఇది మాత్రం టీడీపీ-జనసేన కూటమికి పట్టం కట్టింది. ఇందులో భాగంగా%ూ% టీడీపీ %--% జనసేన కూటమికి 125-135 స్థానాలు దక్కే అవకాశం ఉండగా%ూ% వైసీపీ కేవలం 43-52 స్థానాలకు మాత్రమే పరిమితమయ్యే ఉందని తెలిపింది. దీంతో%ూ% ఈ సర్వే ఫలితాలను టీడీపీ శ్రేణులు షేర్ చేస్తుండగా.. పై రెండు ఫలితాలను వైసీపీ శ్రేణులు నెట్టింట వైరల్ చేస్తున్నారు!

# ఘనంగా లూయీ బ్రెయిలీ వారోత్సవాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:

నంద్యాల జిల్లా విజువల్లి చాలెంజ్డ్( అంధుల )ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ లూక్స్ అంధుల పాఠశాలలో అంధుల లిపిని కనుగొన్న లూయీ బ్రెయిలీ జన్మదిన వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

నంద్యాల జిల్లా అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓబులేసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి అతిథులుగా పాల్గొని లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి సౌజన్యంతో 50 మంది కి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బ్రెయిలీ లిపి లో నూతన క్యాలెండర్ ని సంఘం నాయకులు, అతిథులు ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలంధర్ కర్నూలు నంద్యాల జిల్లా ల అధ్యక్షులు ఓబులేసు వీరేష్ మాట్లాడుతూ అందులో ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలను ప్రస్తావించారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పెన్షన్ 6000 కు పెంచాలని, అంత్యోదయ కార్డులు పునరుద్ధరించాలని, ఉద్యోగులకు కార్యాలయాలలో సహ ఉద్యోగులు ,అధికారులు సహకరించాలని, దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున అంధుల సంక్షేమానికి తమ సహకారం కొనసాగిస్తామని, అదేవిధంగా వారి యొక్క హక్కుల సాధన కోసం చేసే పోరాటానికి మద్దతు తెలిపి వెంట నిలుస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా కొంతమందికి అవసరమైన వారికి బ్లైండ్ కర్రలు, క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి క్రికెట్ బహుమతులు, మధుర స్వీట్స్ అధినేత లింగారెడ్డి క్రికెట్ బ్యాట్లు, మిఠాయిలు ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి నంది పైపుల కంపెనీ తరఫున భోజన ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో విజువల్లి ఛాలెంజ్ డ్ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, కర్నూలు జిల్లా సంఘం అధ్యక్షులు వీరేష్, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దండే దస్తగిరి, ప్రసాద్ రెడ్డి,ఎస్పీజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్, సెయింట్ లూక్స్ అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, మధుర స్వీట్స్ అధినేత లింగారెడ్డి, అంధ ఉద్యోగుల సంఘం మహిళ విభాగం కార్యదర్శి మంజుల, యువజన విభాగం కార్యదర్శి లింగస్వామి, అధిక సంఖ్యలో ఉద్యోగాలలో స్థిరపడిన అంధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళతాం.

### -ఏపి అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ మరియు పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 10:
ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని ఎపి అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ మరియు పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి గారితో కలిసి నిర్వహించారు. డిఆర్ఓ పుల్లయ్య, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అసిస్టెంట్ సెక్రెటరీ భిక్షం, సెక్షన్ ఆఫీసర్ కాశి రెడ్డి, ఎఎస్ఓ ఉమేష్ చంద్ర జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపి అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ విశ్వసరాయి కళావతి మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఇరిగేషన్, వ్యవసాయం, నీటిపారుదల శాఖలకు సంబంధించిన బడ్జెట్ ఎస్టిమేట్స్ అడిగి తెలుసుకుంటూ క్షేత్రస్థాయిలో తలెత్తే ఆర్థిక ఇబ్బందులపై పరిశీలిస్తామన్నారు. బడ్జెట్ కేటాయింపు, వర్క్ ఆర్డర్ అయిన తర్వాత కాంట్రాక్టర్లు జాప్యం చేయకుండా పనులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మిస్తున్న రోడ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అన్ని పనులకు ప్యాకేజ్ కాంట్రాక్ట్ గా ఇవ్వకుండా విభజించి పనులు కేటాయించాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద పైప్ లైన్ వేసేటపుడు ప్రజల సలహాలు తీసుకొని పనులు చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. గ్రామాల్లో రాత్రింబవళ్లు వీధి దీపాలు వెలుగకుండ ఆన్ అండ్ ఆఫ్ సిస్టమ్ పకడ్బందీగా అమలు చేయాలని పంచాయతీ అధికారులను సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు అండగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీడు భూములకు అవసరమైన నీటిని కేటాయించి రైతుల నుంచి వాటర్ ట్యాక్స్ వసూలు చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ రామ్మోహన్, ఇరిగేషన్ ఎస్ ఈ రామచంద్రారెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ మంజులవాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితరులు క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనులు, నెలకొన్న ఇబ్బందులను గురించి కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కమిటీ చైర్మన్ అధికారులకు తెలిపారు.

# జనసేన అధినేతను కలిసిన ఇరిగెల.



ఆంధ్ర ప్రగతి మంగళగిరి జనవరి 10:
జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ను బుధవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు. రాయలసీమలో జనసేన పార్టీ అభివృద్ధి, ఉమ్మడి కర్నూలు జిల్లాలో జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లడం, ఆళ్లగడ్డ తాలూకాలో జనసేన పార్టీ పరిస్థితి, అభివృద్ధి గురించి, రాబోయే రోజుల్లో జనసేన ను బలోపేతం చేసే అంశాలను పవన్ కళ్యాణ్ దృష్టికి ఇరిగెల తీసుకెళ్లారు. అన్ని సానుకూలంగా పవన్ కళ్యాణ్ విని ఇరిగెలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ఇరిగెలతో పాటు జున్ను ప్రసాద్ రెడ్డి జనసేనానిని కలిశారు.

# ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టరేట్ ఎదుట ఈవీఎం లకు వ్యతిరేకం గా జరిగిన నిరసన ప్రదర్శనలు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నిరంజన్, ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక కన్వీనర్ ఎస్ ఎమ్ అబులైస్, జమాత్ ఇస్లామీ అధ్యక్షులు అబ్దుల్ సమద్. ఐయూఎంఎల్ అధ్యక్షులు అబ్దుల్ సలాం, ఆంధ్ర ప్రదేశ్ క్రిస్టియన్ జె ఏ సీ ప్రధాన కార్యదర్శి జానయ్య మన్నెం,రాష్ట్రీయ మూల నివాసి మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు వరలక్ష్మి, కోహినూర్ మహబూబ్ బాష ,మునీర్ అహ్మద్ మొదలగువారు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూబహుజన ఉద్యమాలను, రాజకీయ చైతన్యాన్ని నిర్వీర్యం చేసేందుకే రాజకీయ పార్టీ లు ఈవీఎం లను ఉపయోగించుకుంటూ ప్రజావ్యతిరేక చట్టాలు తెస్తు, మరియు ప్రజలకు వారి రాజ్యాంగ హక్కులను%శీ%డి దూరం చేయడానికే ఈవీఎం ల తో ఎలక్షన్ లు జరుపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి అని అన్నారు.నాలుగు ఆంచల ఉద్యమం లో భాగం గా ఈరోజు ఈవీఎం లకు వ్యతిరేకం గా నిరసన ప్రదర్శనకు సహకరించిన వివిధ ప్రజా సంఘాలకు డా,, నిరంజన్ కృతజ్ఞతలు తెలిపారు.

# 41వ వార్డులో 50లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
నంద్యాల పట్టణంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదన్నదానికి మరొక ఉదాహరణగా 41వ వార్డు నిలిచించి. బుధవారం 50లక్షల వ్యయంతో వార్డు పరిదిలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ లు, కల్వర్టు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను వైఎస్సార్సీపీ నంద్యాల పట్టణ అధ్యక్షుడు పున్నాశేషయ్య, కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఇచ్చిన మాటను నెరవేరుస్తూ అన్ని హామీలను తూచాతప్పకుండా పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని వార్డులో పెద్ద ఎత్తున ప్రజల మధ్యలో ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, వారి సతీమణి నాగినిరవిసింగారెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరాయంగా చేపడుతున్నామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు రోడ్లు, డ్రైనేజ్ లు , ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమమే కాకుండా అభివృద్ధిని చేసి చూపించామన్నారు. నంద్యాల నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలని, కులమతాలకు అతీతంగా అందరు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించాలని కోరారు. రానున్నరోజుల్లో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. 41వ వార్డులో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వార లబ్ధి దారులకు ప్రత్యక్ష్యంగా, పరోక్ష్యంగా 10కోట్లకు పైగా లబ్ధి చేకూరిందన్నారు. నంద్యాల నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, ప్రభుత్వ హాస్పెటల్, జూనియర్ కళాశాల, అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. 41వ వార్డులో తమకుటుంబ సభ్యుల మధ్య మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి జన్మదిన సంబరాలను చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాల పట్టణ అధ్యక్షుడు పున్నాశేషయ్య మాట్లాడుతూ... వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటలను నెరవేరుస్తున్న నాయకుడని, అలాగే నంద్యాలలో శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి నంద్యాల ప్రజలకు ఇచ్చిన మాటలను, చేపట్టిన పనులను చేసి నిరూపించారన్నారు. వారి బాటలో తాము నడుస్తున్నామని, వార్డు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు నిరంతం కృషిచేస్తున్నామన్నారు. 41 వార్డులో మాజీ మంత్రి తన రాజకీయ గురువు జన్మదినం చేయడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి అత్యధిక మెజారిటీ అందించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# ఎల్ఐసి సిబ్బందికి వేతన సవరణలో జాప్యం అన్యాయం.

### -ఎల్ఐసి సిబ్బంది సంపూర్ణంగా జయప్రదం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
ఎల్ఐసి యాజమాన్యం ఇక జాప్యం లేకుండా తక్షణం వేతన సవరణ చర్చల తేదీ ప్రకటించాలని ఎల్ఐసి స యూనియన్ సెక్రటరీ ఏ. రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన సమ్మె కార్యక్రమాన్ని, నిరసన ప్రదర్శనను వుద్దేశించి వారు మాట్లాడుతూ.. డిసెంబర్ నెలలో జరగాల్సిన చర్చలని అర్థాంతరంగా యాజమాన్యం వాయిదా వేసిందన్నారు. ఎల్ఐసి లో వేతన సవరణ గడువు ముగిసి ఒకటిన్నర సంవత్సరమైందని, ఇంకా చర్చలే ప్రారంభం కాకపోవడం అన్యాయమని అన్నారు. 2022 డిసెంబర్ తో పోలిస్తే 2023 డిసెంబర్ లో 94% అధికంగా ప్రీమియం ఎల్ఐసి సేకరించిందన్నారు. గత రెండు దశాబ్దాలుగా జీవిత బీమా రంగంలో ప్రైవేటు కంపెనీల గట్టి పోటీని ఎదుర్కొని ఎల్ఐసి ని ప్రపంచ స్థాయి సంస్థగా నిలబెట్టిన ఘనత సిబ్బందిదేనని అన్నారు. నూతన పెన్షన్ స్కీం వర్తించే సిబ్బందికి 14% యాజమాన్య పిఎఫ్ వాటా చెల్లించాలన్నారు. ఎల్ఐసిలో నూతన నియామకాలు చేపట్టాలన్నారు. సిబ్బంది అంశాలలో ఇటీవల యాజమాన్యం ప్రదర్శిస్తున్న ఏకపక్ష వైఖరిని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సమ్మె కార్యక్రమంలో డి. హరిప్రియ యూనియన్ల నాయకులు బి .గురవయ్య, పాండురంగయ్య, జే.వి. రమణ, డి. దేవా ఏ.వెంకటరాముడు, రవిశంకర్ శుక్ల ,తదితరులు పాల్గొన్నారు.


# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహం

### సంతకాల సేకరణ కార్యక్రమం

అర్ధవీడు, పల్నాటి సాక్షి ప్రతినిధి:
ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం బొమ్మలింగం గ్రామపంచాయతీ మరియు రంగాపురం గ్రామపంచాయతీలో బుధవారం పంచాయతీ కార్యదర్శి పి.రామకృష్ణ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహ సంతకాల సేకరణ జరిగింది డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెలగలపాయ సర్పంచి గోదేశీ రమణమ్మ. రంగాపురం సర్పంచి.గడ్డం నాగిరెడ్డి, బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు దాసరి యోబు పాల్గొన్నారు. ఈ దాసరి యోబు మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ఇచ్చిన చట్టాల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నారని, ఈ రోజు రిజర్వేషన్ వల్ల సర్పంచుల నుండి మంత్రుల వరకు అవుతున్నారని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఓటు హక్కును కల్పించింది డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రాసిన ఆ రాజ్యాంగమేని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి నీళ్లు చల్లి వినూత్న నిరసన.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
ఉద్యోగాలు ఇవ్వని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోరాడుదాంఉద్యోగాలు సాధించుకుందాం-ఉద్యోగాలు ఇవ్వకపోతే జగన్ ను ఇంటికి పంపుదాంనంద్యాల లో జరిగిన నిరసన కార్యక్రమంలో నిరుద్యోగులకు పిలుపునిచ్చిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లో పోస్టులను తక్షణమే భర్తీ చేయాలనీ, గ్రూప్-1,2 పోస్టులను పెంచాలని,గ్రూప్-1,2 పోస్టుల్లో వయో పరిమితిని పెంచాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి నీళ్లు చల్లుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, ధనుంజయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, కోశాధికారి సురేష్, మరియు నాయకులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో జై తెలంగాణ జై భారత్ సమావేశం

### - జై భారత్ జాతీయ గౌరవాధ్యక్షులు బి ఉదయ్ కుమార్

హైదరాబాద్
కొత్తపేట హోటల్ స్ప్రెసి హబ్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఎన్ విజయకుమార్ అధ్యక్షతన జై తెలంగాణ సమాచార హక్కు సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానందన్ విచ్చేసారు . ఈ సమావేశంలో సభ్యులకు అపాయింట్మెంట్ లెటర్లు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ ఎన్ సుష్మ జాతీయ ప్రచార కార్యదర్శి బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ మరియు జాతీయ రెండవ సహాయ కార్యదర్శి మట్ట శ్రీనివాస్ పల్నాడు జిల్లా లీగల్ అడ్వైజర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల వాసవి వనిత ప్రగతి క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి వనిత ప్రగతి క్లబ్ నంద్యాల 209 ఏ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. నంద్యాల వాసవి క్లబ్ అధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలను పట్టణంలోని నంద్యాల గార్డెన్ బి బ్లాక్ అపార్ట్మెంట్లో నిర్వహించారు. సంబరాల్లో భాగంగా క్లబ్ సభ్యులు అపార్ట్మెంట్ ప్రజలు అందమైన ముగ్గులు వేశారు, చిన్నారులకు భోగి పళ్ళతో స్నానం చేయించారు. గాలిపటాలను పిల్లలతో ఎగుర వేయించి ఆనందంగా సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ పాల్గొని సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ముగ్గుల పోటీల్లో విజేతగా నిలిచిన వారికి క్లబ్ సభ్యులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లక్ష్మి, ట్రెజరర్ సుష్మ, సభ్యులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ టి యు లో చేరిన మోటర్ వాహన డ్రైవర్లు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు లో చేరిన మోటర్ వాహన డ్రైవర్లు మోటార్ వాహన డ్రైవర్లు రామయ్య లక్ష్మణ్ మరియు రమేష్ లు మంగళవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియులో చేరడం జరిగింది మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఐ ఎఫ్ టి యు ఉమ్మడి కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ వారికి కండువాలు కప్పి సాధారంగా వారిని యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మోటార్ వాహన డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ పేరుతో కఠినమైన నిబంధనలను చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు ఈ నిబంధనల ప్రకారం వాహనాన్ని నడిపే వ్యక్తి మరణానికి కారణమైతే పదేళ్లపాటు జైలు శిక్ష మరియు ఏడు లక్షల రూపాయలు భారీ జరిమానా విధిస్తూ ఈ చట్టాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు ఈ నిబంధనలు అమల్లోకి వస్తే నూతనంగా డ్రైవర్లు ఈ వృత్తి లోకి రాకుండా దూరంగా వెళ్లే అవకాశం ఉందని పొరపాటున




ప్రమాదాలు జరిగితే వాహనం నడిపే డ్రైవరు పది సంవత్సరాల పాటు కుటుంబానికి దూరంగా ఉండటంతో పాటు వారి కుటుంబం ఆర్థికంగా దెబ్బ తినడంతో పాటు వీధిన పడే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే దేశవ్యాప్తంగా ట్రక్కు డ్రైవర్లు లారీ డ్రైవర్లు ప్రైవేటు వాహనం డ్రైవర్లు ఈ హిట్ అండ్ రన్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ఈ నూతన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మోటారు వాహన కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం వారి హక్కుల కొరకు వారి భద్రత కొరకు ఐఎఫ్ టి యు కృషి చేస్తుందని నమ్మకంతో ఈరోజు పైన తెలిపిన మోటారు వాహన డ్రైవర్ల సంఘం నాయకులు చేరడం చాలా సంతోషకరమైన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు డివిజన్ ఉపాధ్యక్షులు ఎస్ కాజామియా పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు .

# ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు

కంభం,
ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణానికి చెందిన షేక్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో కోనేటి వీధికి చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి



టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన షేక్ రసూల్, షేక్, అబ్దుల్ రెహమాన్, షేక్ అబ్దుల్ కలాం, షేక్ బాషా, షేక్ గఫార్, బాషా, షేక్షా, ఖాసీం వలి, ముస్తాఫా, సుభాని, రజాక్, బాబు, సయ్యద్ రసూల్, పఠాన్ ఖాన్, ఖాసీం వలి, సలీం, ఫరీద్, కరీముల్లా, ప్రతాప్, అబ్దుల్ కలాం, రాము సాగర్, రంగారావు, జస్వంత్, సూరి, చిన్న, విష్ణు, మరియు టీడీపీ మండల అధ్యక్షులు తోట శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లిఖార్జున, షేక్ జిలాని, షేక్ అబ్దుల్ ఫజల్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# ముపాళ్ళ మండలం రామకృష్ణాపురంలో ఇంటింటికి కోడెల కార్యక్రమంలో పాల్గొన్న కోడెల శివరాం

**మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పై పరోక్షంగా విమర్శలు- కోడెల శివరాం కామెంట్స్..**

సత్తెనపల్లి
అధికారం మాకేం కొత్త కాదు అధికారాన్ని ఎప్పుడో చూశాముబికోడెల కుమారుడిగా గా పుట్టడమే నా అదృష్టంపదవుల కోసం పార్టీలు మారే వ్యక్తులు వేరుగా ఉంటారుబిసత్తెనపల్లి కి కొత్తగా వచ్చిన వ్యక్తి వెనుక కాంట్రాక్టర్లు బ్రోకర్లు తప్ప ఎవరూ లేరుబిలిటిడిపి ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు పెట్టారు సత్తెనపల్లి నాదే అనే కొత్తగా ప్రచారం చేసుకుంటున్నారు సత్తెనపల్లి లో నిజమైన కార్యకర్తలు మా వెంట ఉన్నారుబిపార్టీలు మారడంలో ఆయన సీనియర్ నాయకుడు ఆయన వెనుక స్వచ్ఛమైన మనుషులు



లేరుబిలిఅధికారంలో ఉన్నప్పుడు టిడిపి వాళ్ల మీద అక్రమ కేసులు బనాయించాడు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా కోడెలబిడ్డగా సత్తెనపల్లిలో పనిచేస్తున్నానుబిలిసత్తెనపల్లి లో మేము చేసిన అభివృద్ధి ప్రజలు చూశారుబిలిఎన్టీఆర్ ఆశయాలతో కోడెల శివప్రసాద్ ఆశీస్సులతో నియోజకవర్గంలో పనిచేస్తున్నాం అన్నారు కోడెల శివరాం.

# ఆర్డిటి సంస్థ సహకారంతో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిల్పారవి






ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
నంద్యాల నియోజకవర్గం చాబోలు గ్రామం మరియు నంద్యాల పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులైన కొందరికి కృత్రిమ అవయవాలను ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి లబ్ధి దారులకు అంద చేశారు. అవయవ లోపంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవితాన్ని అతి కష్టంపై నెట్టుకు వస్తున్న దివ్యాంగుల పరిస్థితిని తెలుసుకొని వారికి తన వంతు సహకారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వారిని సంప్రదించి కృత్రిమ అవయవాలను అందించాలని కోరడం జరిగిందని, వారు వెంటనే స్పందించి దివ్యాంగుల కు కృత్రిమ అవయవాలను తయారుచేసి అందించారని తెలిపారు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల నియోజకవర్గంలో అవయవ లోపంతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగుల కష్టాలను తెలుసుకొని వారి కాళ్ళపై వారు నిలబడేందుకు కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేయడం ద్వారా వారి జీవనం మెరుగవుతుందని తెలుసుకొని, వెంటనే ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వారిని సంప్రదించి సంబంధిత దివ్యంగుల అవసరతను ఇబ్బందిని తెలియజేసి వారికి కృత్రిమ అవయవాలను అందజేయాలని కోరడం జరిగిందన్నారు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వారు స్పందించి దివ్యాంగుల కు సంబంధించిన కృత్రిమ అవయవాలను ఉచితంగా తయారు చేసి అందజేయడం జరిగిందన్నారు. తద్వారా ఇప్పటినుండి దివ్యాంగులు కృత్రిమ అవయవాల సహకారంతో వారి జీవన విధానాన్ని మెరుగుపరుచుకొని వారి కాళ్లపై వారు నిలబడగలుగుతారాన్నారు. వీరికి సహకారమందించిన ఆర్డిటి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే నంద్యాలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను 3.5 కోట్ల వ్యయంతో ఆర్డిటి సంస్థ సహకారంతో నూతన కళాశాల భవనాన్ని నిర్మించడం జరిగిందని, పివి నగర్ లో పేదలకు ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారని తెలిపారు. ఈ విధంగా నంద్యాల నియోజకవర్గంలో ఆర్డిటి సంస్థ ద్వారా చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాల పట్ల వారి సేవ దృక్పథాన్ని అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో వారి సహకారంతో నంద్యాల ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని ఎమ్మెల్యే శిల్పారవి పేర్కొన్నారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అవకాశం కలగడం తమకు సంతోషాన్ని కలిగించిందని ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

# ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన కోనపల్లె పంచాయతీ గ్రామస్తులు


బేస్తవారిపేట,
ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని బేస్తవారిపేట మండలం కోనపల్లె పంచాయతీకి పలువురు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా



సన్మానించారు. ముత్తుములను కలిసిన వారిలో లక్కమనేని రామకృష్ణ, పి మునికుమార్, దొర తిరుపతయ్య, నారు తిరుమలనాయుడు, దొర అల్లూరి రావు, కానగారి రామస్వామి, అనప వీరశేఖర్, చలిచీమల శ్రీనివాస చౌదరి, తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన నారు తిరుమల నాయుడు

గిద్దలూరు,
ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి నారు తిరుమల నాయుడు బుధవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మరియు ఎపి స్టేట్ ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి,ఏపీ



కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుసమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాణిక్యం ఠాగూర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుమల నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం గిద్దలూరు అభివృద్ధి చెందాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలన్న, జల యజ్ఞం ద్వారా ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలన్న, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్న ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, గతంలో కాంగ్రెస్ హయాంలో గిద్దలూరు ప్రాంతం చాలా అభివృద్ధి చెందిందని కావున మరల గిద్దలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా మీద రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారన్న హామీ మీద కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు.

# సఫాయి కర్మచారుల జీవన ప్రమాణాలు పెంపొందించండి.

**-సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ సభ్యులు డా.పి.పి. వవ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 10:
సఫాయి కర్మచారుల జీవన ప్రమాణాలను పెంపొందించడంతోపాటు వారి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ సభ్యులు డా.పి.పి. వవ జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సఫాయి కర్మచారుల కోసం జిల్లా యంత్రాంగం అమలుచేస్తున్న పథకాలపై మున్సిపల్ కమిషనర్లు, కార్మిక శాఖ, సంబంధిత అధికారులతో కమిషన్ సభ్యులు సమీక్షించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జాతీయ సఫాయి కర్మచారుల కమిషన్ మెంబర్ అడ్వైసర్ గిరింధర్, మెంబర్ కోఆర్డినేటర్ సందీప్ చరణ్, డిఆర్ఓ పుల్లయ్య ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ సభ్యులు డా.పి.పి. వవ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న సఫాయి కర్మచారులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు అందజేస్తూ వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పనిచేస్తున్న సఫాయి కర్మచారులకు చెల్లిస్తున్న వేతనాలు, వారి సమస్యలపై మున్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. సఫాయి కర్మచారులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు కల్పించడంతోపాటు వారి సమస్యలపై సమావేశాలు నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు వారికి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులు లేవనెత్తిన అంశాల్లో లోపాలను సరిదిద్ది ఆమేరకు ఏర్పాట్లు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సఫాయి కర్మచారులు అపరిశుభ్రమైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులుచేయడం వల్ల వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని... వీరు నివసించే ప్రాంతాల్లో తప్పని సరిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే సఫాయి కర్మచారులకు ఉపాధిక కల్పనలో ప్రత్ర్యేక చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో కర్మచారులను నియమించి వారికి ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను అందించాలని సభ్యులు సూచించారు.జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సఫాయి కర్మచారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో సపాయికర్మాచారుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై నివేదికలను కమిషన్ సభ్యులకు అందజేయాలని సంబంధిత అధికారులను సూచించారు.మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న సఫాయి కర్మచారులకు వేతన స్లిప్, పిఎఫ్, ఆరోగ్యశ్రీ, బీమా తదితర సౌకర్యాలు అందిస్తున్నట్టు మున్సిపల్‌కమిషనర్లు, కార్మిక శాఖ అధికారులు కమిషన్ సభ్యులకు నివేదించారు.

ఈ సమావేశానికి హాజరైన సఫాయి కర్మచారుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ శాశ్వత సఫాయి కర్మచారుల తరహాలోనే ఔట్సోర్సింగ్ సఫాయి కర్మచారులను కూడ గుర్తించి అన్ని సౌకర్యాలు అందించాలని కోరారు. నెలకోసారి మీటింగ్ పెట్టి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, డిసిహెచ్ఎస్ డా.జఫరుల్లా, డీఎంహెచ్వో డా. వెంకటరమణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొవ్వలి

మొగల్తూరు
మొగల్తూరు మండలం ముత్యాలపల్లి శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని, శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కొవ్వలి ఫాలోవర్స్ పాల్గొన్నారు.

